ప్రచురణార్థమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము.

క్రిమినల్ అప్పీలేట్ అధికారపరిధి.

క్రిమినల్ అప్పీలు నం.762/2012

వహీదా ...అప్పీలు దారు(లు)

వర్సెస్

తమిళ నాడు రాష్ట్రం ....ప్రతివాది(లు)

తీర్పు

దినేష్ మహేశ్వరి, న్యాయమూర్తి

1. స్పెషల్ లీవ్ పై గల ఈ అప్పీల్ క్రిమినల్ అప్పీల్ నెం.1/2010 లో తేదీ 9.3.2010 నాడు జారీ కాబడిన తీర్పు మరియు ఉత్తర్వుకు వ్యతిరేకముగా దాఖలు చేయబడెను. ఆ కేసులో మద్రాసు ఉన్నత న్యాయస్థానము వారు , సెషన్స్ జడ్జి , మహిళా కోర్టు , పెరంబలూర్ , సెషన్స్ కేస్ నెం.9/2008లో తేదీ 15.10.2009 నాడు శిక్ష విధిస్తూ జారీ చేసిన తీర్పును కొట్టి వేస్తూ , భారతీయ శిక్షాస్మృతి, 1860 లోని (ఐ పి సి ) సెక్షన్ 302 కింద అప్పీలు దారు శిక్షార్హురాలని , జీవిత కాల ఖైదు ను మరియు 2000/- రూపాయల జరిమాణమ విధించి , అట్లు కట్టుటలో విఫలమైతే షరతులు విధించిరి.

2. సంక్షిప్త రూపముగా , ఈ కేసులో గమనించదగినదేమంటే , అప్పీలుదారు తన 5 సంవత్సరముల వయసు కలిగిన బిడ్డను , తేదీ 21.06.2007 ఉదయము పెరంబలూర్ లోని తన అత్తగారింట్లో హత్య చేసిన నేరముకు ఆమెకు శిక్ష విధింపబడెను. ప్రాసిక్యూషన్ వారి కథనము ప్రకారము జీవనోపాధి కొరకు అప్పీలుదారు భర్త విదేశంలో నివసించుచున్నాడు మరియు అప్పీలు దారు ఎక్కువగా కొలక్కుడిలో తన తండ్రి వద్దనే వుండును. అయిననూ , బిడ్డ యొక్క పెంపకము మరియు విద్యనభ్యసింపచేయుటకు అప్పీలు దారు అత్తగారింట్లో వుండాలని బలవంత పెట్టుట వలన ఆమె వేరుగా వుండాలనే తన కోరికకు ఆ బిడ్డ అడ్డంకిగా వున్నదని తలంచి , ఆమె అత్తగారు ఇంటి నుండి బయటికి వెళ్లినపుడు బిడ్డకు ఉరి వేసి చంపెను. అప్పీలు దారు తన బిడ్డతో వుండగా

చివరిసారిగా చూచిరి , బిడ్డను చంపిన తరువాత , ఆమె అత్త మరియు మిగతా సాక్షులు నేరస్థలము వద్దకు రాగా , ఆమె పారిపోయెను మరియు మధ్యాహ్నము తరువాత పెరంబలూర్ కొత్త బస్ స్టేషన్ వద్ద ఆమెను అదుపులోనికి తీసికొనిరి. పోస్ట్ మార్టం నివేదిక ప్రకారము ఊరి వేయుట వలన ఊపిరి ఆగిపోయి బిడ్డ చనిపోయెను. విచారణ సమయములో ఒక్కరు తప్ప మిగతా ప్రాసిక్యూషన్ సాక్షులందరూ అప్పీలు దారుకు వ్యతిరేకముగా చేసిన ఆరోపణలను ఒప్పుకొనిరి కానీ ఆమె తండ్రి మాత్రము ఈ విధముగా పేర్కొనెను. ఆ సంబంధిత సమయములో అప్పీలు దారు కొలక్కుడిలో అతని దగ్గరనేవున్నదనీ బిడ్డ యొక్క చావు వార్త వినిన తరువాత అతడు ఆమెతో కలిసి పెరంబలూర్ వెళ్లెనని తెలిపెను. ఎవిడెన్స్ ను పరిశీలించిన తరువాత ట్రయల్ కోర్టు వారు తేదీ 15.10.2009 నాడు జారీ చేసిన తీర్పులో నిందితురాలు అప్పీలు దారు తరుపున వేడుకొనిన ఎలిబీ ని నిరాకరిస్తూ ,ఉరి వేయుట వలన ఊపిరాడని స్థితిలో బాధిత బిడ్డ చనిపోయెననియు మరియు బిడ్డ ప్రాణముతో వుండగా , చివరి సారి అప్పీలుదారు దగ్గరనే వున్నదనియూ , అప్పీలు దారు ఎటువంటి పరిస్థితులలో బిడ్డ చనిపోయినది నిరూపించ లేక పోయినదనియు, ఈ విషయాలన్నీ అప్పీలు దారుకు వ్యతిరేకముగా నిరూపించబడెనని పేర్కొనెను. కాబట్టి అప్పీలుదారుకు ఐ పి సి లోని సెక్షన్ 302 క్రింద నేరమునకు శిక్ష విధించబడునని తెలిపెను, అప్పీల్ లో ఉన్నత న్యాయస్థానము ట్రయల్ కోర్టు వారి పరిశీలనలతో సమ్మతించుచూ , అప్పీలుదారు అపరాధిత మానవ వధ్ద చేసేననుటకు కావలసినవన్నియూ స్థిరపర్చబడి రికార్డులో స్పష్టముగా వున్నవని తీర్మానించెను.

2.1 ఈ అప్పీల్ లో రెండు కోర్టుల యొక్క ఉమ్మడి పరిశీలనల గూర్చి ముఖ్యముగా ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పిన వాటిలో గల కొంత విభేదము గూర్చి ప్రశ్నించబడెను మరియు ప్రాసిక్యూషన్ వారు బలమైన పరిస్థితులనే గొలుసు ఊహాధారణకు దారి తీయవచ్చుననీ , అప్పీలు దారు తన స్వంత బిడ్డనే చంపినదని నిరూపించుటలో విఫలమాయెననెను. ఇట్టి వాదనలకు వ్యతిరేకముగా ప్రాసిక్యూషన్ వారి ఎవిడెన్స్ మరియు రెండు కోర్టుల పరిశీలనలు సూచించబడెను.

3. వాదనలకు మరియు తీర్మానము చేయుటకు ఎదురౌతున్న ప్రశ్నలకు సంబంధించి , సంబంధిత వాస్తవములు మరియు నేపధ్యములోని సంగతులు మేము ఈ విధముగా గమనించించితిమి.

3.1 ఈ కేసులో , పిడబ్ల్యూ –1 బషీరా , అప్పీలు దారు అత్త , బాధిత బిడ్డ ఆమె స్వంత తల్లి చేతనే చంపబడేనని సమాచార మందించగా , ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ ఐ ఆర్ ) నెం.328/2007గా తేదీ 21.06.2007 నాడు ఉదయము 9.00 గంటలకు పెరం బలూర్ పోలీసు

స్టేషన్ లో నమోదు కాబడినది . ఎఫ్ ఐ ఆర్ లో గల సంబంధిత సంగతులు పి డబ్ల్యూ -10 ,సుబ్బు లక్ష్మి, ఎస్.ఐ, పెరంబులూర్ చేత వ్రాయబడినవి ఈ క్రింద విధంగా వున్నది.

"...నా మనుమరాలుకు 5 సంవత్సరముల వయసు కాబట్టి ఆమె పెరంబలూర్ కు వెళ్ళి , నా ఇంట్లో వుండి బిడ్డను చదివించాలని నా కొడుకు రియాత్ నుండి కోలక్కుడికి మాట్లాడెను. అందువలన , వహిదా ను తేదీ 18.06.07 నాడు ఆమె తండ్రి మనమరాలు ఫర్ హానాతో సహా తీసికొని వచ్చి పెరంబలూర్ లోని నా ఇంట్లో విడిచిపెట్టెను. ఆమె వచ్చిన తరువాత 2 రోజులు ఆహారము సరిగా తినలేదు మరియు నాతో మాట్లాడలేదు మరియు నా కోడలు వహీదా నాతో గొడవ పడి , కొలక్కుడికి వెళ్ళవద్దని హెచ్చరించగా, ఈ బిడ్డ వలననే శాంతిగా బ్రతక లేకపోతున్నానని చెప్పింది. నా భర్త కూడా నన్ను అనుమానిస్తున్నాడు , నీవు కుండా నన్ను కోలక్కుడికి వెళ్లనివ్వడము లేదు. ఈ బిడ్డను అంతము చేస్తే తప్ప నేను సుఖముగా బ్రతక లేను అనెను. నేను, నా కూతురు ముంతాజ్, నా రెండవ కోడలు ఆశ మరియు నా పొరుగున వుండే కమల తేదీ 20.06.2007 రాత్రి హెచ్చరించాము. తేదీ 21.06.2007 ఉదయము 8 గంటలకు నేను వెళ్ళి బిడ్డ కొరకు ఇడ్లి తెస్తానని చెప్పితిని. నా కూతురిని ఇక్కడ చదివించలేనని, కొలక్కుడికి వెళతానని ఆమె చెప్పినది. అందువలన నా కోడలు వహీదాకు నాకు మధ్య గొడవ జరిగినది. నేను చూద్దాము అని చెప్పి ఇడ్లీ తేవడానికి వెళ్లాను. ఆ సమయానికి నా కూతురు ముంతాజ్ మరియు నా కోడలు ఆశా నన్ను చూచుటకు వచ్చిరి. వాళ్ళతో పాటు నేను ఇడ్లీ కొనడానికి వెళ్లుచూ డబ్బులు తీసికొని వెళ్ళనందున డబ్బులు తీసికొనుటకు ఇంటికి వచ్చితిని. ఆ సమయములో నా కోడలు వహీదా 5 సంవత్సరాల వయసుగల నా మానమరాలు ఫర్హానా యొక్క మెడకు చీర కొంగుతో ముడి వేయుచు దానిని బిగించుచుండెను. అది చూడగానే ఎందుకు నా మానవరాలిని చంపుచున్నావని గట్టిగా అరి చితిని. నా మనమరాలి మెడను చీరతో బిగించి చంపుచు , ఆమె మమ్మలను త్రోసివేసి గుమ్మముగుండా పారిపోయెను. నా కేక వినగానే , పొరుగు వారైన కమల మరియు జయరామన్ పరుగెత్తుకొని వచ్చిరి. బిడ్డను నేను తాకి చూచితిని. ఆమె చనిపోయినది

3.2 ఎఫ్ ఐ ఆర్ (ఎక్స్.పి.10) నమోదు కాగానే ప్రథమ విచారణాధికారి పి.డబ్ల్యూ-12 తీరు జి. అయ్యనార్, సంఘటనా స్థలమునకు వచ్చెను. శవము యొక్క ఫోటో (ఎక్స్ 8-11) తీయబడినవి. ముసాయిదా రూపచిత్రణ (రఫ్ స్కెచ్ ) ఎక్స్ 8-12 మరియు శవ పంచనామా నివేదిక తయారు చేయబడెను మరియు మృత దేహము శవ పరీక్ష కొరకు పంపబడెను. శవ పరీక్ష నివేదిక ప్రకారము (ఎక్స్.పి.5) భాధిత బాలిక మెడపై 20 సెంటి మీటర్ల పొడవు , 2 సెంటి మీటర్ల వెడల్పు గల గాయము కలదు. బాధిత బాలిక ఊరి బిగించుట వలన ఊపిరాడక చనిపోయెను.

3.3 ప్రథమ విచారణాధికారి , తిరు జి.అయ్యనార్ పి డబ్ల్యూ-12 ప్రకారము అప్పీలు దారును పెరంబలూర్ లోని న్యూ బస్ స్టాండ్ లోని స్త్రీల వాష్ రూమ్ వద్ద సుమారు 5-00 pm కు అదుపులోనికి తీసుకొనిరి. అప్పీలుదారు అరెస్టు తరువాత , బిడ్డకు ఉరి వేసిన చీరను గుర్తించేనని ఆరోపించబడెను మరియు అట్టి చీరకు రక్తపు మరకలు గలవని సాక్షుల సమక్షములో దానిని స్వాధీనము చేసుకొనిరి మరియు అప్పీలు దారును అరెస్టు చేసిన తరువాత ఆమె ఒప్పుకోలు వాంగ్మూలమును ఇవ్వగా pw-12 దానిని సాక్షుల సమక్షములో రికార్డు చేసెను. తరువాత డి.శివ సుబ్రమనియన్ విచారణను చేపట్టి, అప్పీలు దారుకు వ్యతిరేకముగా ఐ పి సి లోని సెక్షన్ 302 క్రింద నేరమునకు గాను నేరారోపణ పత్రము (చార్జ్ షీట్)ను దాఖలు చేసెను . అప్పగించిన తర్వాత , అప్పీలుదారు నేరమును ఒప్పుకోనందున మహిళా కోర్టు , పెరంబలూర్ సెషన్స్ జడ్జి సెషన్స్ కేస్ నెం.9/2008 గా విచారింపబడెను.

4. విచారణలో ప్రాసిక్యూషన్ వారు మొత్తము 14 మంది సాక్షులను విచారించిరి. సంఘటనకు సంబంధించిన ముఖ్యమైన సాక్షిగా అప్పీలు దారు యొక్క అత్త మరియు సమాచారకురాలు ప్రథమ సాక్షి pw -1. బషీరాను విచారించిరి. మిగతా నలుగురు సాక్షులు pw-1 యొక్క కుమార్తై ముంతాజ్ pw-2,pw -1 యొక్క ఇంకొక కోడలు ఆశా pw-3, pw -1 యొక్క ఇంటి యజమానురాలు షార్ ఫున్నిషా ,pw -4,pw -1 యొక్క పొరుగున వుండే తిరు జ్యోతి ,pw -5 సంఘటన జరిగిన వెంటనే అక్కడకు చేరుకొని సాక్షులుగా చెప్పుకొనిరి. Pw -8 డాక్టర్ శరవరన్ మరియు Pw-13 డాక్టర్ కార్తికేయన్ ఎ.పోస్ట్ మార్టం నివేదికలో బాధిత బాలిక యొక్క థైరాయడ్ కార్టిలేజ్ ఎముకకు సంబంధించిన నివేదిక గూర్చి ప్రమాణ పూర్వకముగా సాక్షిమిచ్చిరి. pw -9, దేవరాజ్ గ్రామ పరిపాలనాధికారి మరియు pw-7 సాదిక్ అలీ లను విచారణ ప్రక్రియకు సంబంధించిన ప్రమాణ సాక్షులుగా విచారించిరి. Pw-10 సుబ్బు లక్ష్మి pw-1 యొక్క వాంగ్మూలమును రికార్డు చేసి, ఎఫ్ ఐ ఆర్ ను లిఖించెను. సంఘాలునా స్థలమును pw-11 మహమ్మద్ మున్వర్ ఖాన్ ఫోటో గ్రాఫర్ ఫోటోలు తీసెను. తిరు జి. అయ్యనార్ pw-12 ప్రాథమిక పరిశోధనను చేయగా ,pw-14 శివ సుబ్రమణియన్ ఎస్.ఐ పెరంబలూర్ పరిశోధనను పూర్తి చేసి నేరారోపణ పత్రమును దాఖలు చేసెను. ప్రాసిక్యూషన్ కేసు ను సమర్థించిన సాక్షులే గాక , మరియు సాక్షి pw-6 జమాల్ మహమ్మద్, అప్పీలు దారుని తండ్రి వ్యతిరేకముగా సాక్షామిచ్చుచు , అప్పీలు దారు తన గ్రామమైన కొలక్కుడిలో అతని తోనే వున్నదని పేర్కొనెను. మరో మాటలో చెప్పాలంటే , ఈ సాక్షి అప్పీలు దారు మనవి చేసిన ఎలిబీ ని సమర్థించెను.

5. ప్రస్తుత అప్పీల్ కు సవిస్తరమైన ప్రాసిక్యూషన్ ఎవిడెన్స్ అవసరము లేకపోయినను వినిపించిన వాదనల దృష్ట్యా , సంబంధిత వాంగ్మూల భాగమును ముఖ్యముగా ప్రాసిక్యూషన్ సాక్షులు తెలిపిన సంగతులలో ఏకరీవిగాలేనివి, వైవిధ్యముగా నున్నవి మరియు అప్పీలుదారుమనవి చేసిన ఎలిబీ గూర్చి మేము పరిశీలన చేయుట జరుగును.

5.1 pw-1 బషీరా ప్రాసిక్యూషన్ వారి ముఖ్యమైన సాక్షి , ఆమె ఇచ్చిన సాక్ష్యములో ఇట్లు పేర్కొనెను. ఆమె కొడుకు అబ్దుల్ రహీమ్ అప్పీలు దారుని విహహము చేసి కొనెననియు ,వివాహము తరువాత అప్పీలు దారుకు ఒక ఆడపిల్ల పుట్టెననియూ, మరియు అబ్దుల్ రహీమ్ అతను సంపాదించిన డబ్బంతయూ అప్పీలు దారుకు పంపుచుండెననియూ మరియు అబ్దుల్ రహీమ్ అతని కుమార్తి పెరంబలూర్ లోని బడిలో చేరిక చేయవలెనని , ఆతడు అందు కొరకు డబ్బు పంపెదనని ఆమెతో చెప్పెననీ, తేదీ 18.06.2007 నాడు pw-6 జమాల్ మహమ్మద్ అప్పీలుదారు తండ్రి అప్పీలుదారుని, అబ్దుల్ రహమాన్ అప్పీలుదారుకు డబ్బు లేమి పంపుట లేదని ఆరోపిస్తూ , బిడ్డను పెరంబలూర్ లో చదివించమని pw-1 ను వేడుకొనేనని చెప్పెను , మరియు అప్పీలుదారు 21-06-07 నాడు pw-1 కు రూ.100/- ఇచ్చి ఇడ్లి కొనమని చెప్పాననియూ , ఆమె తిరిగి ఇంటికి వచ్చేసరికి అప్పీలుదారు బిడ్డ పక్కన మౌనముగా కూర్చొనివుండెననియూ , ఆమెను అడుగగా , అప్పీలుదారు బిడ్డను తానే చంపెనని చెప్పెనని పి డబ్ల్యూ -1 తెలిపెను. క్రాస్ ఎగ్జామినేషన్ లో సంఘటన జరిగిన వెంటనే, ఆమె అప్పీలుదారుతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెల్లనని ఈ సాక్షి తెలిపెను. ఆమె వాంగ్మూలం లోని సంబంధిత భాగములు ఈ క్రింద ఇవ్వబడెను.

....సుమారు 10 నెలల క్రితము 18వ తారీఖు ఆరవ నెలలో , మా కోడలు తండ్రి జమాల్ మహమ్మద్ , అతని కుమర్తె, నిందితురాలును మరియు మా మానవరాలిని పెరంబలూర్ లోని నా ఇంటికి తీసికొని వచ్చెను. మా కోడలు తండ్రి అతని కుమార్తె-నిందితురాలుతో అతడు మరుసటి రోజు అనగా 19 వ తారీఖున తన ఊరికి వెళ్లేదననియూ , ఆమె ప్రతి విషయములో జాగ్రత్త వహించవలెనని చెప్పెను. ఆ మరుసటి రోజు, 19వ తేదీన నిందితురాలి తండ్రి తన ఊరికి తిరిగి వెళ్ళేను. మరుసటి రోజు అనగా 20వ తేదీన బుధవారము మేము వంట చేసికొని తిని నా కుమార్తె ముంతాజ్ ఇంటిలో వున్నాము....... నేను ఆమె ఇంటికి 4 ,5 ఇళ్ల అవతల వేరుగా నివసిస్తున్నాను .(సాక్షి దీనిని తిరిగి చెప్పెను.) నిందితురాలితో ఆమె కుమర్తె తో సహా నా ఇంటికి రమ్మని మరియు మనము మనవరాలిని బడిలో చేరిక చేసెదమని చెప్పితిని. దానికి అప్పీలు దారు ఒప్పుకొని బుధవారము రాత్రి నేను , నిందితురాలు, మరియు మనవరాలు ఫర్హానా , ముగ్గురము కలిసి రాత్రి నిద్రపోవుటకు నేను అద్దెకున్న ఇంటికి

వెల్లితిమి. మరుసటి రోజు ఉదయము సుమారు 6-00 గంటలకు సొసైటీ పాలు తెచ్చుటకు వెల్లితిని....పాలు తీసుకొని వచ్చి , టీ చేసి , ఆమెకిచ్చితిని , తరువాత మాంసము తెస్తానని ఆమెతో చెప్పితిని. అందుకు నిందితురాలు మాంసము అక్కరలేదని ఇడ్లీ తెమ్మని 100 రూపాయలు ఇచ్చింది.అప్పుడు సమయము ఉదయము 7 గంటలు కావస్తుంది. నేను రైతు బజారుకు వెళ్ళితిని . 100 రూపాయలకు చిల్లర తీసుకొని , ఇడ్లీ తీసుకొని ఇంటికి వచ్చుటకు కొంత సమయము పట్టినది. అదే రోజు అనగా , 21వ తారీఖు ఉదయము 6 గంటలకు విదేశము నుండి నా కొడుకు అబ్దుల్ రహమాన్ నా కుమార్తెముంతాజ్ కు ఫోన్ చేసెను. ఆ సంగతి నేను ఇడ్లీ తీసుకొని ఇంటికి వెల్లుచుండగా, నా కుమార్తె ముంతాజ్ ఇల్లు దారిలో వున్నందున ఆమె నాకు ఆ సమాచారమిచ్చెను. నేను ఇడ్లీ కొని నా ఇంటికి వెల్లితిని. నేను గ్లాసులో పోసిన టీ అక్కడే ఉంది. ఆ టీ నా మనవరాలి కోసము పెట్టితిని. అది అలానే వున్నది. ఆ సమయములో నిందితురాలు వహీదా పడుకొని వున్న నా మనవరాలి దగ్గర కుర్చొని వున్నది. నేను ముంతాజ్ నాకు తెలిపిన సంగతులు ఆమెతో చెప్పి , మనవరాలిని లేపి టీ ఇమ్మని చెప్పెను. అందుకు నిందితురాలు నిశ్శబ్ధముగా కూర్చొని వున్నది. నా మానవరాలిని బడిలో చేరిక చేయుట గూర్చియూ మరియూ ఆమె నా కొడుకు అబ్దుల్ రహమాన్ తో ఫోన్ లో మాట్లాడాలనియు చెప్పినప్పుడు నిందితురాలు పోలీస్ స్టేషన్ ఎక్కడున్నది అని అడిగెను. నేను ఆమెతో నేనేమి చెప్పుచ్చున్నాను నేనేమి అడుగుచున్నావని ప్రశ్నించితిని . దానికి నిందితురాలు ఆమె కుమార్తె ను చంపివేసితినని చెప్పెను. జన్మనిచ్చిన ఏ తల్లి కూడా కూతురును చంపదనీ , నీవు మరలా అబద్ధము చెప్పుచున్నావని చెప్పగా , నా కుమార్తె ముంతాజ్ , నడిపి కోడలు ఆషా బేగము నా ఇంటిలోనికి వచ్చిరి. జనము కూడా పోగైరి. నాకు మగతగా వుంది. వారు నన్ను ప్రక్కింటికి తీసుకొని వెళ్ళి కూర్చోబెట్టిరి. అన్వర్ బాష ఫోన్ చేయగా , పోలీస్ అధికారులు మా ఇంటికి వచ్చిరి . వారు నన్ను పోలీస్ స్టేషన్ కు పిలవగా , జరిగినదంతా వారికి చెప్పితిని. పోలీస్ అధికారులు దానిని రికార్డు చేసిరి దానిపై నా ఎడమ చేతి బొటనవేలు ముద్రవేసితిని. అది నాకు చూపించిరి. తేదీ 21.06.2007 నాటి ఫిర్యాదును సాక్షికి చూపగ సాక్షి దానిని ఆమోదించెను. అట్టి ఫిర్యాదు ఎక్స్-పి 1 గా మార్క్ చేయబడెను... నిందితురాలు చీర కొంగును బిడ్డ మెడకు బిగించి చంపితినని తెలిపినది , పోలీసువారు నన్ను విచారించగా , ఏమి జరిగినదో, దాని గూర్చి వాంగ్మూలము ఇచ్చితిని.

<u>క్రాస్ ఎగ్జామినేషన్</u> – నా మనవరాలి హత్య జరిగిన రోజు ఉదయము 8-00 గంటలకు పోలీసు వారు మా ఇంటికి వచ్చిరి. బిడ్డ చనిపోవుట చూచి పోలీసువారు నన్ను మరియు నిందితురాలైన కోడలను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చిరి. చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పినదే పోలీస్ స్టేషన్ లో కూడా తెలిపితిని. నా ఇంటి ముందు ఎవరైనా గట్టిగా మాట్లాడితే నా కుమరై ముంతాజ్ ఇంటిలోని వారికి వినబడును.

నా కొడుకు షమ్ సుద్దీన్ అతని బార్య ఆశా బేగమ్ వేరే వీధిలో నివసించుచున్నారు. నేను ఇడ్లీ కొనుకొని తిరిగి వచ్చినప్పుడు ఆశా బేగమ్ మరియు షమ్ సుద్దీన్ నా కుమార్తె ముంతాజ్ ఇంటిలో లేరు. మేము మనవరాలిని బడిలో చేర్చుటకు ఎలాంటి చర్య తీసుకోనందున , తేదీ 20 నాడు నిందితురాలి తండ్రి మా మనవరాలు ఫర్ హానాను మా ఇంటిలో వదిలి , కొల్లకుడి గ్రామమునకు వెళ్లిపోయెనని చెప్పినచో అది తప్పు. నేను బిడ్డ చనిపోవుట చూచి కేక పెట్టగా 10 లేక 15 అడుగుల దూరములో ముంతాజ్ మరియు ఆశా బేగమ్ వచ్చు చుండిరి. మా ఇంటి యజమాని పేరు మజీద్ . అస్ బెస్టాస్ రేకులతో కప్పబడిన పోర్టికో భాగములో నేను నివసించుచున్నాను. దానికి ఒకే తలుపు కలదు. నేను పోర్టికో భాగములో వున్నందున, దానికి కిటికీలు లేవు , నేను ఇడ్లీ తీసుకొని తిరిగి రాగా , ఇంటి తలుపు గట్టిగా మాయబడినది. నేను బలముగా తట్టి , తెరచితిని. మరుసటి రోజు 6 గంటలకు నేను సొసైటీ మిల్క్ తెచ్చితినని పోలీసు విచారణలో చెప్పలేదనుట తప్పు. టీ తయారు చేసిన తర్వాత నా కోడలు నిందితురాలికి ఇచ్చితిననియు, నిందితురాలు నాకు 100 రూపాయలు ఇడ్లీ తెచ్చుటకు ఇచ్చినదనియు నేను రైతు బజారుకు ఇడ్లీ తెచ్చుటకు వెళ్ళి , తిరిగి వచ్చాక అబ్దుల్ రహీమ్ నా కుమార్తె ముంతాజ్ తో ఫోన్ లో మాట్లాడిన సంగతి పోలీస్ విచారణలో చెప్పలేదనుట అబద్ధము , చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పినట్లుగా, ఫిర్యాదు లోనూ , పోలీసు విచారణ లోనూ , నేను తిరిగి వచ్చేసరికి నా మనవరాలి కోసము వుంచిన టీ అలాగే వున్నదని ఎందుకు మనవరాలిని లేపి టీ ఇవ్వలేదని కొడలిని అడగగా ఆమె మౌనముగా కూర్చున్నదని రెండవ సారి నిందితురాలిని అడగగా ఆమె బిడ్డను చంపితినని చెప్పినని చెప్పలేదనుట అబద్ధము .... నా పెద్ద కొడుకు జమాల్ మహమ్మద్ , వేరొక కోడుకు షమ్ సుద్దిన్ మాత్రమే విదేశము నుండి డబ్బులు పంపుచున్నారు. తన వివాహమైన తరువాత నా పెద్ద కొడుకు అబ్దుల్ రహీమ్ నా గూర్చి పట్టించుకొనందున నేను అతనిపై కోపముతో నున్ననన్నది అబద్దము. నా కొడుకు అబ్దుల్ రహీమ్ మరియు నిందితురాలు నన్ను పట్టించుకొనందున , నా మనవరాలు ఫర్ హానాను నాకు అప్పగించిరన్నది అబద్ధము. ఒక వేళ అట్టి కోపముతో నేను , నా కుమార్తె ముంతాజ్ లాలూచి పడి నా మనవరాలిని చంపితిమనుకొంట , అది అబద్ధము. ఒక వేళ షమ్ సుద్ధీన్ విదేశము నుండి వచ్చి నాకు డబ్బులిచ్చి , నన్ను ప్రభావితము చేసి, నేను నిందితురాలిపై తప్పుడు కేసు పెట్టుటకు నన్ను ప్రయోగించినాడని చెబితే, అది అబద్దము బిడ్డ చనిపోయిన వార్త వినిన తరువాత నిందితురాలు సాయంత్రము 5.00 గంటలకు కొల్లకుడు గ్రామము నుండి పెరంబలూర్ కు వచ్చినదనియు మేమందరము కలసి ఆమెను పోలీసులకుఅప్పచెప్పితిమని ఒకవేళ అంటే, అది పూర్తిగా అబద్దము.

5.2 pw-2 ముంతాజ్ ,pw-1 యొక్క కూతురుకు సంఘటనకు సంబంధించి పూర్తిగా తెలుసునని pw-1 చెప్పెను. Pw-2 ఇచ్చిన సాక్ష్యము లోని సంబంధిత భాగము ఈ క్రింద

ఇవ్వబడెను. "............ నిందితురాలి కుమార్తె పేరు ఫర్హానా బాలిక 21-6-2007 నాడు చనిపోయేను. రెండు రోజుల క్రితము నిందితురాలు మరియు ఆమె కూతురు పెరంబలూర్ లో అతిధులుగా నున్నారు. మా అమ్మ నా ఇంటికి కాస్త దూరములో నున్న ఇంటిలో వేరుగా జీవిస్తుంది. ఆ సమయంలో పెరంబలూర్ కు వచ్చిన నిందితురాలు ఆమె కుమార్తె మా అమ్మతో కూడా నివసించుచున్నారు. నిందితురాలు ఆమె కుమార్తె మా అమ్మ ఇంటిలో వేరుగా ఉంటున్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం 7-30 -8-00 గంటల మధ్యలో మా అమ్మ ఇడ్లీ తెచ్చుటకు వెళ్ళినది. మా అమ్మ ఇడ్లీ తెచ్చి , ఇంటికి రాగానే కేక వేసేను. జనం అక్కడ మూగిరి. మేము ఆ ప్రదేశమునకు వెళ్లితిమి. నిందితురాలి కుమార్తె చనిపోయియుండుట చూచితిమి. ఏ మైనదని నిందితురాలిని అడుగగా, ఆమె బిడ్డను చంపివేసినదని చెప్పెను. ( సాక్షి మరియొకసారి ఈ విషయము తెలిపెను) అదే రోజు ఉదయం 7-00 గంటలకు మా చిన్నన్నయ్య అబ్దుల్ రహీమ్ ఫోన్ చేసి నిందితురాలు ఎక్కడకు వెళ్లరాదని నిందితురాలి కుమార్తెను బడిలో చేర్చాలని చెప్పెను మరియు నిందితురాలు తన కుమార్తెను పెరంబలూర్ లో బడిలో చేర్చమని మరియు మా అమ్మతో కలసి ఉండాలని నేను నిందితురాలితో చెప్పాలని మా చిన్నన్నయ్య చెప్పెను. మా అమ్మ ఇడ్లీ తీసుకొని ఇంటికి వచ్చేక మా చిన్నన్నయ్య అబ్దుల్ రహీమ్ చెప్పిన విషయాలు ఆమెతో చెప్పితిని. మా చిన్నన్నయ్య నిందితురాలిని నా ఇంటిలో పెట్టుకోమని ఫోన్ లో చెప్పెను. ఆ విధముగా చేయుటకు ముందే, సంఘటన జరిగినది. ఫర్హానా ముక్కు నుండి , నోటి నుండి రక్తము వచ్చి ఆమె చనిపోయియుండుట చూచితిమి. పోలీసు అధికారులు నన్ను విచారించగా నేను పైన తెల్పిన వివరములను చెప్పితిని అంతే.

క్రాస్ ఎగ్జామినేషన్:- మా అమ్మ ఇడ్లీ తెచ్చిన 5 నిమిషాలలో గట్టిగా అరిచెను. ఆ సమయానికి 20 లేక 30 మంది అక్కడ గుమికుడిరి. వెంటనే 9:30 మరియు 9:45 A.M కు పోలీసులు వచ్చిరి , నేను అక్కడకు వెళ్ళి చూచిన తరువాత నిందితురాలిని అడుగగా, నిందితురాలు మౌనము వహించేను. ఇదే విషయము నేను చీఫ్ ఎగ్జామినేషన్లో చెప్పిరి. కానీ ,పోలీస్ అధికారుల పరిశోధనలో ఆ విషయము చెప్పలేదు. అదే రోజు ఉదయము 7:00 గంటలకు అబ్దుల్ రహీమ్ చేసిన ఫోన్ గురించి మరియు ఆ సంభాషణా వివరాలు మరియు మా అమ్మకు అట్టి సమాచార మిచ్చినట్లుగా చీఫ్ ఎగ్జామినేషన్ లో నేను పోలీసు విచారణలో చెప్పలేదు. పెళ్లి అయిన తర్వాత నిందితురాలు ఆమె భర్త మా అమ్మతో మంచి సంబంధముతో మెలగలేదు. నిందితురాలు తన కుమార్తెను చదువు కొరకు మా అమ్మ ఇంటిలో వదలి 20వ తేదీన నిందితురాలు కొలక్కుడి గ్రామమునకు వెళ్ళినదని చెబితే , అది అబద్ధము ఆ విధముగా వదిలిన బిడ్డ మరణమునకు కారణము నేను, మా అమ్మ అని చెబితే అదంతా అబద్దము.

5.3 pw-3, ఆశా బేగము ,pw-1 యొక్క వేరొక కోడలు కూడా సమయానికి నేరస్థలముకు వచ్చినదని చెప్పబడెను. ఆమె అప్పీలుదారుని ఎందుకు బిడ్డను చంపితివని ప్రశ్నించగా , అప్పీలుదారు జవాబివ్వలేదు. క్రాస్ ఎగ్జామినేషన్ సమయములో ఈ సాక్షి ఆమె , సంఘటనకు పూర్వము 4 సంవత్సరాలు నుండి అప్పీలుదారుతో మాట్లాడుటలేదని తెల్పెను , ఆమె వాంగ్మూలములోని సంబంధిత భాగము క్రింది ఇవ్వబడెను:-

" ....నిందితురాలికి ఫర్హాన అను పేరు గల కూతురున్నది , ఆమె తేదీ 21.06.2007 నాడు చనిపోయినది, నాడు చనిపోయినది సంఘటన సమయములో నిందితురాలు , ఆమె కుమరై బషీరా pw-1 నివసించుచోటనే వున్నారు. మా అత్త ఇడ్లీ తెచ్చిన తరువాత కేక వేయగా , నేను నా ఆడపడుచు ముంతాజ్ మా అత్త ఇంటికి వెళ్ళితిమి. నా ఇంటికి 5 ఇండ్లు అవతల గల ఇంటిలో మా అత్త నివసించును. నేను అక్కడకు వెళ్ళి చూచినప్పుడు నిందితురాలి బిడ్డ చలనము లేకుండా ఉంది. ఒక నర్స్ వచ్చి చూచి , బిడ్డ చనిపోయెనని నిర్ధారించెను. నా ఆడపడుచు ముంతాజ్ నిందితురాలిని ఇట్లనెను. "ఎందుకు ఈ విధంగా చేసేవు. నీకు బిడ్డ ఇష్టము లేక పోతే నా వద్ద వుంచవలసినది" ఆమె నెత్తి బాదుకొనుచుండెను. నేను కూడా నిందితురాలిని ఈ విధముగా ప్రశ్నించితిని. "నీవు చదువుకొన్న స్త్రీవి. అవునా ? ఎందుకు బిడ్డను చంపితివి ?" మరియు నేను నిందితురాలిపై గట్టిగా అరిచితిని నిందితురాలు ఏమి మాట్లాడలేదు. పోలీసువారు నన్ను విచారించగా, పైన తెల్పిన వివరములు వారితో చెప్పితిని. ఫర్హాన చావుకు కారణమెవరని అడిగితే, ఆమె తల్లి ఒక్కతే కారణము అంతే.

క్రాస్ ఎగ్జామినేషన్: చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పిన వాస్తవములను పోలీస్ వారి విచారణలో కూడా తెలిపితిని. సంఘటన జరిగిన రోజు నా భర్త తన సెలవు మీద విదేశము నుండి వచ్చెను. నేను , నిందితురాలు ఒకరితో ఒకరము గత నాలుగు సంవత్సరాలుగా మాట్లాడుకొనుట లేదు. ఫర్హన చనిపోవుటకు రెండు రోజుల ముందు నిందితురాలు తన బిడ్డతో మా ఇంటికి వచ్చింది. ఆమె (నిందితురాలు)భర్త అబ్దుల్ రహీమ్ అమెకు డబ్బులు పంపుట లేదని , ఫోన్ లో కూడా ఆమెతో మాట్లాడుట లేదని , ఆమె తన బిడ్డ ఫర్హానాను చదివించుకోవాలని నా భర్తతో చెప్పేనది. నిందితురాలిని, ఇన్ని సంవత్సరాలుగా మౌనముగా వుండి ఇప్పుడు ఇక్కడకు వచ్చేవా ? అని నా భర్త అడిగెను. తరువాత , నిందితురాలు బిడ్డను తీసికొని మా అత్త ఇంటికి వెళ్లేను. నా ఆడపడుచు బిడ్డ మృతదేహమును చూచిన తర్వాత నిందితురాలిని అడిగిన సంగతులు నేను పోలీస్ విచారణలో చెప్పలేదు. నిందితురాలు ఫర్హాన చావుకు కారణము కాదని చెప్పుట మరియు నిందితురాలికి నాకు

మధ్య గత నాలుగు సంవత్సరాలుగా మాటలు లేనందున నిందితురాలికి వ్యతిరేకముగా నేను తప్పుడు సాక్షము ఎత్తి చూపుచున్నాననుట అబద్ధము."

5.4 pw-1 యొక్క ఇంటి యజమానురాలు పిడబల్యూ-4 షర్ పూన్నిసా , వాంగ్మూలములో ఆమె ఇంటికి వచ్చినప్పుడు అప్పీలుదారుతో ఆమె బిడ్డను చూచితిననెను మరియు అప్పీలుదారు తన బిడ్డను తానే చంపితినని ఒప్పుకొనుట వింటినని చెప్పెను. ఆమె వాంగ్మూలములోని సంబంధిత భాగము క్రింద మరల చూపబడెను:-

"....మా ఇంటిలోని ఒక భాగములో pw-1 బషీరా నివసించుచున్నది. సంఘటన సమయములో , నిందితురాలు బషీరా ఇంటికి అతిథిగా వచ్చెను. అప్పుడే నేనామెను ఎరిగియున్నాను. అంతకు ముందు నిందితురాలు నాకు తెలియదు , నిందితురాలు తన బిడ్డతో , బషీరా ఇంటికి వచ్చి , అక్కడే వుండెను. తేదీ 21.06.2007 నాడు నిందితురాలి బిడ్డ చనిపోయేను. బస్ లో నా బిడ్డను బడికి పంపుటకు పెరంబలూర్ రైతు మార్కెట్ వద్దకు వచ్చి , బిడ్డను పంపిన తరువాత నా ఇంటికి తిరిగి వచ్చితిని. అక్కడి జనము నిందితురాలు తన బిడ్డను చంపివేసినదని మాట్లాడుకొనుచున్నారు. నేను బిడ్డను చూచినప్పుడు నిందితురాలు అక్కడే వుండి ఆమె తన చీర కొంగును బిడ్డ మెడకు బిగించి చంపితినని అక్కడి గుంపుతో చెప్పెను. అప్పుడు నేను అక్కడ వున్నాను. పోలీస్ అధికారులు నన్ను విచారించగా పైన చెప్పిన వివరాలు వారికి తెలిపితిని.

క్రాస్ ఎగ్జామినేషన్ :- గత రెండు సంవత్సరాలుగా బషీరా నెలకు 350/- అద్దెకు మా ఇంట్లో వుంటుంది. నేను నా బిడ్డను బడికి పంపుటకు వెళ్ళి , నా బిడ్డను బడికి పంపిన తరువాత ఇంటికి వచ్చినపుడు నా ఇంట్లో గుంపును చూచితినని పోలీస్ విచారణలో చెప్పలేదనుట సరికాదు. నిందితురాలు తన చీరకొంగుతో బిడ్డకు ఉరివేసి చంపితినని గుమికూడిన వారికి చెప్పనని నేను పోలీసు వారికి చెప్పలేదు. నిందితురాలు నాకు తెలియదని మరియు బిడ్డ చనిపోయిన తేదీ నాడు నేను నిందితురాలిని చూడలేదని చెప్పుట సరికాదు. బషీరా నా ఇంటిలో అద్దెకున్నందున నేను తప్పుడు ఎవిడెన్స్ ను చూపిస్తున్నానని చెప్పుట సరికాదు."

5.5 పిడబ్ల్యూ -5 తీరు జ్యోతి ,pw-1 యొక్క పొరుగున వుండును. ఆమె అప్పీలు దారుని చనిపోయిన బిడ్డ వద్ద కూర్చొని వుండగా , పది నిమిషాలు చూచితినని సాక్షామిచ్చెను. ఆమె వాంగ్మూలము ఉపయోగకరముగా క్రింద ఇవ్వబడినది:-

“నా పేరు జ్యోతి. నా తండ్రి పేరు వీరస్వామి. నేను పెరంబలూర్ లో నివసిస్తాను. మా ఇంటి ప్రక్కగల ఇంటిలో బషీరా నివసించును. 4 ,5 నెలల క్రితము ఒక రోజు , బిడ్డ చనిపోయిన తేదీ నాడు నేను నిందితురాలిని 10 నిమిషాలు చూచితిని. ఆ రోజు నిందితురాలి బిడ్డ చనిపోయెను. సాక్షి బషీరా నివసించుచున్న ఇంటిలో నిందితురాలు బిడ్డ మృత దేహము వద్ద కూర్చొని వుండగా ఆ రోజు మాత్రమే నేను నిందితురాలిని చూచితిని. అప్పటికి ఉదయము 8:00గంటల లేక 8:15 గంటల అయివుండ వచ్చును. పిడబల్యూ-1 బషీరా ఏడ్చుచూ , బిడ్డకు జన్మనిచ్చిన తల్లే బిడ్డను హత్య చేసేనని చెప్పెను , నేను ఆమెతో పోలీసు స్టేషన్ కు వెళ్ళమని ఇంకేమి చేయవద్దని చెప్పితిని. పోలీస్ విచారణలో ఈ విషయము చెప్పితిని:

క్రాస్ ఎగ్జామినేషన్: చీఫ్ ఎగ్జామినేషన్ లో చెప్పిన వివరములు పోలీసు విచారణలో చెప్పలేదనుట సరికాదు. నేను తప్పుడు సాక్షము చెప్పుచున్నాననుట నిజము కాదు.”

5.6 ప్రాసిక్యూషన్ వారు ఇద్దరు వైద్య అధికారులను బాధిత బిడ్డ యొక్క మృత దేహము గూర్చిన శవ పరీక్ష గూర్చి విచారించగా , వారు మృత దేహముపై గల గాయములు మరణ కారణముగా నిర్ధారించిరని గమనించవలెను. Pw-8 డాక్టర్ శరవణన్ మెడచుట్టు 20 సెం.మి. పొడువు మరియు 2 సెం.మి వెడల్పు గల గాయమున్నదని ధృవ పరచెను మరియు థైరాయిడ్ కార్టిలేజ్ ఎముక విరిగినదని అది ఉరి బిగించుట వలన జరిగినదని తెలిపెను . చీర కొంగును మెలిపెట్టి , మెడకు బిగించినపుడు బిడ్డకు అట్టి గాయము ఏర్పడుటకు అవకాశమున్నదని అభిప్రాయపడెను. అయిననూ, క్రాస్ ఎగ్జామినేషన్ లో ఒకవేళ చీరను మెడచుట్టు బిగించితే గాయము 2 సెం.మి కన్నా ఎక్కువే వుండునని పేర్కొనెను. అయిననూ , మరోమారు ఎగ్జామినేషన్ లో , ఒక వేళ చీరను తక్కువ పరిమాణములో పూర్తిగా మెలిపెట్టినచో, గాయము 2 సెం.మి కంటే తక్కువే వుండునని విదపరచెను. Pw-13 డాక్టర్ కార్తికేయన్ ఎ. థైరాయిడ్ కార్టిలేజ్ ఎముక గూర్చి నివేదికనిచ్చెను.ఆయన పరీక్షించిన ప్రకారము థైరాయిడ్ ఎముక విరుగుట ఏంటీ మోర్టమ్ అనియూ ,ఉరి బిగించుట వలననే జరుగుటకు వీలున్నదని తెలిపెను. ఐననూ, క్రాస్ ఎగ్జామినేషన్ లో ఒక వేళ మెడకు చీరనుపయోగించి ఉరి బిగించితే. గుర్తులు ఏర్పడుటకు తక్కువ అవకాశమున్నది. ఉరి వేయుట వలన ఊపిరాడక , బాధిత బిడ్డ చనిపోయినదనుటలో వివాదము లేదు. కనుక ఈ సాక్షులను మేము విస్తరించి చూచే అవసరము లేదు.

5.7 ఈ విషయములో పోలీసు సిబ్బందికి సంబంధించి ,pw-10 సుబ్బ లక్ష్మి సబ్ ఇన్స్పెక్టర్ , పెరంబలూర్ పిడబ్ల్యూ -1యొక్క వాంగ్మూలమును రికార్డు చేసి, ఎఫ్.ఐ.ఆర్ లెఖించెన. దానిలోpw-

1 దాదాపు ఉదయము 9:00 గంటలకు ఫిర్యాదు దాఖలు చేయుటకు పోలీస్ స్టేషన్ కు వచ్చెనని తెలిపెను. క్రాస్ ఎగ్జామినేషన్ సమయములో pw-1 తన ఒరిజినల్ ఫిర్యాదులో బిడ్డ చనిపోయినదని తెలుసుకొని ఆమె ఇంటి బయటికి వచ్చి, గట్టిగా అరిచెనని, సంఘటన జరిగిన వెంటనే అప్పీలుదారుని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చెనను విషయము చెప్పలేదని స్పష్టము చేసెను. ఆమె సంఘటనా స్థలముకు ఉదయము 8:00 గంటలకు వచ్చెనని మరియు సాక్షులను మరియు అప్పీలుదారుని పోలీస్ స్టేషన్ కు తీసికొని వచ్చేనన్న సూచనలను ఆమె క్రాస్ ఎగ్జామినేషన్ లో నిరాకరించెను.

Pw-10 యొక్క సాక్ష్యములోని సంబంధిత భాగము ఈ క్రింద విధముగానున్నది :-

"....నేను తేదీ 21.06.2007 ఉదయము 9:00 గంటలకు డ్యూటిలో వున్నపుడు బషిరా , మహమ్మద్ ఖాసిం భార్య,వయసు 65 సంవత్సరాలు , నెం.230/48, క్రాస్ స్ట్రీట్ , రెంగా నగర్ , పెరంబలూర్ లో నివసించు ఆమె , స్టేషన్ కు వచ్చి ఫిర్యాదును ఇవ్వగా నేను దానిని లెఖించి , రికార్డు చేసితిని , దానిని నేను బషీరాకు చదివి వినిపించితిని. ఆమె అంతా సరిగానే వున్నదనియూ ఆమెకు సంతకము చేయడం రాదని తెలిపినపుడు ఫిర్యాదులో ఆమె ఎడమ చేతి బొటన వ్రేలు ముద్రను వేయించితిని......

క్రాస్ ఎగ్జామినేషన్:- ఆమె ఇచ్చిన ఫిర్యాదులో ఫిర్యాది బషీరా , నిందితురాలిని పెరంబలూర్ పోలీస్ స్టేషన్ కు తీసికొని వచ్చినట్లుగా చెప్పలేదు. అన్వర్ భాషా ఆమెతో వున్నట్లు బషీరా వాంగ్మూలములో చెప్పెను.... సాక్షి బషీరా బిడ్డ చనిపోయినది చూచి బయటకు వచ్చి గట్టిగా అరువగా సాక్షులు ముంతాజ్ మరియు ఆశా బేగము అక్కడికి వచ్చిరని చెప్పలేదు. ఉదయము 6:00 గంటలకు బషీరా సొసైటీ మిల్క్ తెచ్చుటకు బయటికి వెళ్ళినట్లు ఫిర్యాదులో చెప్పలేదు. ఆమె పాలు తెచ్చునపుడు మార్గమధ్యములో ఆమె కుమార్తె ముంతాజ్ ను ఆమె ఇంటి వద్ద కలిసి ఆమెతో మాట్లాడినట్లు ఫిర్యాదులో చెప్పలేదు. ఆమె ఇంటికి వచ్చిన తరువాత నిందితురాలు ఇడ్లీ తెమ్మని 100 రూ ఇవ్వగా , ఆమె అది తీసుకొని రైతు బజార్ కు ఇడ్లీ కొనుటకు వెళ్ళెనని సాక్షి బషీరా ఫిర్యాదులో చెప్పలేదు. ఆమె ఇంటికి వచ్చిన తరువాత ఇంటి తలుపు మూసివున్నదని ఆమె తలుపు కొట్టి , తనే తెరచినదని , ఫిర్యాదులో బషీరా చెప్పలేదు. సంఘటన గుర్చి తెలిసిన తర్వాత నేను సంఘటనా స్థలమునకు ఉదయము 8:00 గంటలకే వెళ్ళి, సాక్షులు బషీరా, ముంతాజ్ మరియు ఆశా బేగమ్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చితినని ఒకవేళఅంటే , అదంతా అబద్ధము. నేను ఆ సమయములో నిందితురాలిని పైన తెల్పిన సాక్షులతో పాటు తీసుకొని వచ్చితినని చెబితే అదికూడా అబద్దము...."

5.8 pw-12 తిరు జి.అయ్యనార్ ఈ కేసులో ప్రథమ పరిశోధనాధికారి , తేదీ 21.06.2007 ఉదయము 10-15కు అతడు ఎఫ్ ఐ ఆర్ ను అందుకొని , పరిశోధన ప్రారంభించెనని తెలిపెను. అందుకొరకు, ప్రారంభించెనని తెలిపెను. అందుకొరకు , అతడు ఘటనాస్థలమునకు వెళ్ళి కొంతమంది సాక్షులను విచారించెననియూ , మహాజల్ ను తయారు చేసెననియూ మరియు చాప మరియు తలగడ వంటి వస్తువులు స్వాధీన పర్చుకొనెనని తెలిపెను మరియు అప్పీలుదారుని పెరంబలూర్ లోని న్యూ బస్ స్టాండ్ వద్ద అదుపులోనికి తీసుకొని సాక్షుల సమక్షములో ఆమె యొక్క ఒప్పుకోలు వాంగ్మూలమును రికార్డు చేసెనని తెలిపెను మరియు నేరమునకు ఉపయోగించినదిగా చెప్పబడిన చీరను స్వాధీన పర్చుకొనేనని తెల్పెను. సాక్షములోని సంబంధిత భాగము క్రింద ఇవ్వబడినది:-

".....అదే రోజు సుమారు 5:00 గంటలకు పెరంబలూర్ న్యూబస్ స్టాండ్ వద్ద నిందితురాలు వహిదను నేను అదుపులోనికి తీసుకొంటిని , నిందితురాలిని విచారించి ఆమె ఒప్పుకోలు వాంగ్మూలమును సాక్షులైన దేవరాజ్ మరియు పరమేశ్వరన్ సమక్షము లో రికార్డు చేసితిని. నిందితురాలు తన ఒప్పుకోలు వాంగ్మూలములో ఆమె తన బిడ్డకు ఆమె ధరించియున్న చీరతోనే మెడకు ఉరి వేసి చంపెనని ఒప్పుకొనెను. ఆమె ఒప్పుకోలు వాంగ్మూలములోని అవసరమైన భాగము ఇప్పటికే ఎక్స్-పి9 గా గుర్తించ బడెను. ఒప్పుకోలు వాంగ్మూలము ప్రకారము మహిళా పోలీసు సహాయముతో ఆమె కట్టుకున్న చీరను వినతి పత్రము ప్రకారము స్వాధీన పర్చుకొంటిని. అట్టి దాని కొరకైన వినతి పత్రము నాకు చూపించినదే. అది ఇప్పటికే ఎక్స్-పి8 గా గుర్తించబడెను. నేను స్వాధీన పర్చుకున్న చీర నాకు చూపించిన చీరే. అది ఇప్పటికేఎం.ఓ.3...గా గుర్తింపబడెను.

క్రాస్ ఎగ్జామినేషన్ :- ఎక్స్-8 మహాజర్ లో సబ్ ఇన్స్పెక్టర్ సుబ్బలక్ష్మి ద్వారా నిందితురాలికి వేరే చీర ఇవ్వబడినది తెలిపెను. ఆ రోజు సాయంత్రము 5-00 గంటలకు అరెస్ట్ చేయబడిన నిందితురాలును పెరంబలూర్ న్యూ బస్ స్టాండ్ లోని 6:45 గంటల వరకు నేను నిలిపి వేసితిని. ఒప్పుకోలు వాంగ్మూలములోని చివరి భాగములో సబ్ ఇన్స్పెక్టర్ సుబ్బ లక్ష్మిని వేరొక చీర తెచ్చుటకు పంపిరని తెలుపలేదు. మహిళా పోలీసును పంపి వేరొక చీరను తెప్పించరని సూచించబడినది.....పెరంబలూర్ తో ముద్రించబడిన సాయంత్రపు వార్తాపత్రికలు సాయంత్రము 5-00 గంటలకు వచ్చును. తేదీ 21.06.2007 నాటి మాలై మలర్ వార్తాపత్రిక 5:00 p.m కు పంపిణీ జరిగినది. ఈ కేసులోని నిందితురాలు ఆ రోజు అరెస్టు కాబడినదని ఒక వేళ వార్తా పత్రిక సూచిస్తే, ఆ సంగతి నాకు తెలియదు.

నేను అట్టి వార్తను వెల్లడించ లేదు. ఒక వేళ అదే వార్తా పత్రికలో పోలీసు అధికార్లు బషీరాను సాక్షిగా , పరిశోధన జరుపుచున్నారని ప్రచురిస్తే , అది కూడా నాకు తెలియదు , సాక్షులు బషీరా మరియు ముంతాజ్ సంఘటన జరిగిన తర్వాత , నిందితురాలు ఇంటి నుంచి పారిపోయినదని తెలిపిరి. దినకరన్ మరియు దినమలర్ వార్తా పత్రికల సర్కులేషన్ లో ఒక వేళ సంఘటన ముగిసిన తర్వాత బిడ్డ యొక్క తల్లి బిడ్డ ప్రక్కనే పడుకొనవున్నదని తెలిపిరే , అది నాకు తెలియదు. బిడ్డ చనిపోయిన తర్వాత నిందితురాలు ఇంటి నుండి పారిపోయినదని , కానీ నిందితురాలు చనిపోయిన బిడ్డ దగ్గరే పడివున్నదని మేము తప్పుడు వార్తను ప్రచురించితిమని ఒక వేళ అంటే అది సరికాదు. సాక్షులు బషీరా, ముంతాజ్ మరియు ఆశా బేగమ్ నా విచారణలో బిడ్డ చనిపోయివుండుట చూచితిమని చెప్పేరంటే, అది అబద్దము. తేదీ 20.06.2007 నాడే , నిందితురాలు ఆమె ఆడ శిశువును సాక్షియైన బషీరా వద్ద వదలి , అదే రోజు కొలక్కుడి గ్రామమునకు వెళ్ళినదని చెప్పుట సరి కాదు . తేదీ 21.06.2007 నాడు కొల్లక్కుడి గ్రామములొ వున్న నిందితురాలికి ఆమె బిడ్డ చనిపోయిన వార్త తెలిసి బస్సులో పెరంబలూర్ వచ్చి, బస్సు దిగిన వెంటనే నేను ఆమెను అరెస్టు చేసితినని చెప్పుట అబద్ధము."

5.9 pw-14 డి.శివ సుబ్ర మణియన్ పోలీస్ అధికారి , తరువాతి భాగము పరిశోధన జరిపి ,వేరే సాక్షుల వాంగ్మూలములను రికార్డు చేసి , నేరా రోపణ పత్రము (చార్జ్ షీట్ ) ను దాఖలు చేసెను. ప్రస్తుత సందర్భమునకు పరిశోధనలు భాగమైన , ఫోటోగ్రాఫర్ మరియు ప్రామాణిక సాక్షుల సాక్ష్యములను గూర్చి మేము విస్తృతముగా పరిశీలించనక్కరలేదు.

5.10 అయితే ,pw-6 జమాల్ మహమ్మద్ అప్పీలు దారుని తండ్రి యొక్క సాక్షము ప్రస్తుత కేసుకు సంబంధితముగానున్నది. ప్రత్యేకించి, ప్రాసిక్యూషన్ వారి కథనమును సమర్థించకుండా అప్పీలుదారు మనవి చేసిన ఎలిబిని ఒప్పుకొనుచు అతడు తేదీ: 20.06.2007బిడ్డను pw -1 వద్ద విడిచిపెట్టి అప్పీలుదారుని అతని కొలుక్కుడి గ్రామమునకు తీసికొని వెళ్లనని , మరియు బిడ్డ చనిపోయినదని విని , అప్పీలుదారునితో కలిసి పెరంబలూర్ కు వచ్చెనని , ఆ సమయములో బస్ స్టాండ్ లో అప్పీలు దారుని అరెస్టు చేసిరని చెప్పెను. ఈ సాక్షిని ప్రతికూల సాక్షిగా చూచిరి మరియు అతని క్రాస్ ఎగ్జామినేషన్ చేయుటకు ప్రాసిక్యూషన్ వారికి అనుమతి లభించెను. అతడు డిఫెన్స్ వారిచే ఎలాగూ క్రాస్ ఎగ్జామిన్ చేయబడలేదు. సాక్షి యొక్క వాంగ్మూలములోని సంబంధిత భాగము ఉపయోగకరముగా క్రింద ఇవ్వబడెను:-

".....తేదీ 16.06.2007 నాడు విదేశము నుండి వచ్చిన షమ్ సుద్దిన్ ఫోన్లో మాట్లాడితిని. అతడు నన్ను సోమవారము రమ్మనెను. తేదీ 18 నాడు నా కుమార్తె నిందితురాలితో మరియు మనవరాలు

ఫర్హానాను తీసికొని శంషాబాద్ లో గల అతని ఇంటికి వెళ్ళితిని. ఒక వేళ నేను విద్యనిమిత్తము బిడ్డను పెరంబలూర్ లో వదిలి వెళితే, బిడ్డ వారి రక్షణ లో వుంటే, అబ్దుల్ రహీమ్ డబ్బు పంపుచుండును, అని నేను షమ్ సుద్దిన్ తో అనగా, అతడు ఆ విషయమును అతని తల్లితో చెప్పమనెను. నేను అక్కడకు వెళ్ళి ఆమెతో చెప్పితిని. ఆమె ఆ విషయాన్ని ఆమె కుమార్తై ముంతాజ్ తో చెప్పమనెను. ఈ విధంగా నేను మూడు రోజులు చెప్పితిని ,వారు సరిగా స్పందించ లేదు. నేను గ్రామానికి వెళ్ళుటకు సిద్ధ పడుచుండగా, మా అల్లుని తల్లి ఆమె మనవరాలు ఫర్ హానాను మాత్రము విడిచి పెట్టి నా కుమార్తెను నాతో తీసికొని వెళ్ళమని చెప్పెను. 20వ తేదీ బుద్ధవారము సాయంత్రము 6:00 గంటలకు నా కుమార్తె నాక్కదనే తీసుకొని కొలక్కుడి గ్రామమునకు వెళ్ళితిని. మరుసటి రోజు సమాచారము వచ్చెను. మేము పెరంబల్లూర్ కు వచ్చితిమి. నా కుమార్తెనుఅరెస్ట్ చేసిరి. నా అల్లుడు అబ్దుల్ రహీమ్ తగినంత డబ్బును పంపుట లేదు. ఈ పరిస్థితులలో ప్రాసిక్యూషన్ వారు ఈ సాక్షిని ప్రతికూల సాక్షిగా చూచిరి మరియు క్రాస్ ఎగ్జామిన్ చేయుటకు అనుమతి కోరగా , క్రాస్ ఎగ్జామిన్ చేయుటకు అనుమతి లభించెను.

ప్రాసిక్యూషన్ వారి తరపున చేయబడిన క్రాస్ ఎగ్జామినేషన్ :- అబ్దుల్ రహీమ్ సరిగా పంపనందున మేము అతని బిడ్డను పెరంబలూర్ లో దిగబెట్టితిమి. పెరంబలూర్ వెళ్ళమని మాతో ఎవరు చెప్పలేదు. మా అంతట మేము కుటుంబములో పెద్ద కొడుకైన షమ్ సుద్దీన్ వద్దకు వెళ్ళితిమి. పెరంబలూర్ లో ఎవరు సరిగా స్పందించనందున మేము బిడ్డను తిరిగి కొలక్కుడికి తీసుకొని వెళ్లే ప్రయత్నము చేయలేదు. మా అల్లుని తల్లి బిడ్డను వదిలి పెట్టి వెళ్ళమని చెప్పనందున , మేము బిడ్డను వదిలి పెట్టి అక్కడి నుండి వెళ్ళిపోయితిమి. ముందు నేను విదేశములో పని చేయుచుంటిని. ప్రస్తుతం కోళ్ళ షాపుల వ్యాపారము చేయుచున్నాను. నేను పోలీసు విచారణలో నా కుమార్తై నిందితురాలు తన అత్త గారి ఇంటికి మరియు హాస్పిటల్ కు వెళ్ళు చుండెననీ , తప్పు మార్గములో వెళ్ళుచున్నదనీ చెప్పితినని అంటే అది నిజము కాదు పోలీసు అధికారులు నన్ను విచారించ లేదు. నిందితురాలు నా ఇంట్లో సరిగా వుండుటలేదనియూ నిందితురాలి ప్రవర్తన మంచిది కాదనియు ఒక వేళ అది వెల్లడి చేస్తే , నా కుటుంబ పరువు పోతుందని అందువలన నేను వెల్లడి చేయలేదని ఒక వేళఅంటే అది నిజము కాదు. ఈ విషయాలన్నీ నా అల్లుడికి తెలిసి , నాకు ఫోన్ చేసి సాక్షి బషీరా ఇంట్లో నిందితురాలిని ఆమె బిడ్డను విడిచిపెట్టమని చెప్పినదని నేను పోలీస్ విచారణ లో చెప్పితినని అనుకుంటే అది నిజము కాదు. దాని తర్వాత నేను నిందితురాలిని , ఆమె బిడ్డను తీసుకొని సాక్షి బషిరా ఇంట్లో విడిచిపెట్టినానని పోలీసు విచారణలో తెలిపితినన్నది నిజము కాదు, నేను వారిని విడిచి పెట్టి, పెరంబలూర్ వదిలి వెళ్ళుచుండగా నిందితురాలు నాతో ఆమె పెరంబలూర్ లో ఉండలేనని , ఆమె త్వరలోనే నా దగ్గరకు వస్తానని

చెప్పేననీ, కానీ నిందితురాలి భర్త చెప్పినట్లుగా చేయమని ఆమెకు సలహా ఇచ్చి అక్కడ నుండి వెళ్ళిపోయానని పోలీసు విచారణలో నేను చెప్పితిని అన్నది అంత అబద్ధము. మరుసటి రోజు ఫోన్ ద్వారా నా కుమార్తె -నిందితురాలు నా మనవరాలు ఫర్హానాను చంపినదని తెలుసుకొని, పెరంబలూర్ వెళ్ళి చనిపోయిన నా మనవరాలిని చూచితిననీ మరియు నిందితురాలు పారిపోయేననీ పోలీసు విచారణలో తెలిపితినని అంటే అది అంతా అబద్దము , నిందితురాలు తన ఇష్టానుసారముగా పెరంబలూర్ లో జీవించలేదుగనుక , నిందితురాలు బిడ్డను చంపినదని నేను పోలీసు విచారణలో తెలిపిటినంటే అది అబద్ధము , నిందితురాలు నా కుమార్తె కనుక నేను తప్పుడు సాక్ష్యము చెప్పుచున్నానని అంటే అది అబద్దము."

5.11 సివిల్ ప్రొసీజర్ , 1973 లోని సెక్షన్ 313 కింద చేసిన విచారణలో అప్పీలుదారు తనకు వ్యతిరేకముగా చెప్పబడిన ఆరోపణలన్నిటిని, నిరాకరిస్తూ అవి తప్పుడు ఆరోపణలని పేర్కొనెను.

6. పైన తెల్పిన రికార్డు అంశములతో ట్రయల్ కోర్టు కక్షిదారుల వాదనలు విని కేసును తీర్మానించుటకు ముందంజ వేసి , తేదీ: 15.10.2009 నాడు తీర్పు మరియు ఉత్తర్వును వెలువరించెను.

6.1 pw-1 నుండి pw-3 వరకు ఉన్న సాక్షులు మధ్య బంధుత్వమున్నప్పటికి ,pw-4 మరియు pw-5 స్వతంత్ర సాక్షులుగా వున్నారనీ , వారు బిడ్డను నిందితురాలు-అప్పీలు దారు కలిసి వుండగా చూచిరనీ వారికి అప్పీలుదారుకు వ్యతిరేకముగా వాంగ్మూలమిచ్చుటకు అవసరములేదని ట్రయల్ కోర్టు తీర్మానించెను. Pw-1 యొక్క సాక్షమును కొద్ది వైవిధ్యాల కారణముగా త్రోసిపుచ్చకూడదనీ , ఆమె తన వయసును బట్టి కొన్ని మిగితా విషయాలను బట్టి ఆమె కొన్ని వివరములు గుర్తు పెట్టుకొనలేక పోయేననీ కూడా ట్రయల్ కోర్టు తీర్మానించెను. Pw-6 ప్రతికూల సాక్షి యొక్క వాంగ్మూలమును ట్రయల్ కోర్టు సుచించెను. Pw-6 అప్పీలుదారు బస్ స్టాండ్ వద్ద అరెస్ట్ చేయబడెనని ఒప్పుకొనెనని మరియు స్వతంత్ర సాక్షు లిద్దరు సంఘటన స్థలములో చూచిననూ అప్పీలుదారు తన ఎలిబి నీ రుజువు చేసికొనే బాధ్యతను నెరవేర్చలేదనీ కూడా ట్రయల్ కోర్టు తీర్మానించెను. వైద్యులు నిర్ధారించిన చావుకు గల కారణముతో మౌఖిక సాక్షము అనుగుణముగానున్నదని ట్రయల్ కోర్టు అభిప్రాయపడెను.

6.2 అప్పీలుదారుని బాధిత బిడ్డతో చివరి సారిగా చూచిరని pw-1 నుండి pw-5 వరకు గల వారి సాక్ష్యము ప్రకారము స్థిరపరచబడెను. సంబంధిత పరిస్థితుల తీవ్రమైన ఎవిడెన్స్ యొక్క ప్రాధాన్యతను ట్రయల్ కోర్టు ప్రత్యేకముగా ఎత్తి చూపెను మరియు ప్రాసిక్యూషన్ వారు అప్పీలుదారు బాధిత బిడ్డ యొక్క హత్య చేసినందున నేరము చేసెనని సహేతుకమైన అనుమానమునకు అతీతముగా

రుజువు చేసి వారి బాధ్యతను నిర్వర్తించిరని ట్రయల్ కోర్టు తీర్మానించెను. ట్రయల్ కోర్టు తన నిర్ణయమును ఈ క్రింది విధముగా పొందుపరచెను:-

"38. మా ముందున్న కేసులో నిందితురాలు అవసరాన్నిమించిన డబ్బుతో స్వతంత్రముగా భోగాపురిలైన జీవితము గడుపుచూ , తన కుమార్తె చదువునిమిత్తము pw-1 తో కలిసి వుండుటకు ఇష్టపడక, బిడ్డ తనకి జన్మనించెనని పరిగణించక , తను చేసే పని బిడ్డ చావుకు కారణమగునని తెలిసీ , ఉద్దేశపూర్వకంగా తేదీ 21.06.2007 నాడు ఉదయము 8:00 గంటలకు pw-1 ఇంటిలో లేని సమయములో ఆమె చీరకొంగు మెలితిప్పి ఆమె 6 సంవత్సరాల కుమార్తె ఫర్హాన నిద్రించుచున్నప్పుడు మెడచుట్టు ఉరి బిగించగా థైరాయిడ్ కార్టిలేజ్ ఎముక విరిగినందున చావు సంభవించెను. నేరమును రుజువు చేయుటకు, ప్రాసిక్యూషన్ వారు బలమైన మౌఖిక మరియు డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ను ఒక గొలుసు మాదిరిగా కూర్చిరి."

6.3 ఆ ప్రకారముగా , అప్పీలుదారు ఐ పి సి లోని సెక్షన్ 302 కింద నేరము చేసెనని ట్రయల్ కోర్టు తీర్మానించి, ఇంతకు ముందు తెలిపినట్లుగా శిక్ష విధించిరి.

7. అప్పీలుదారు ట్రయల్ కోర్టు వారి తీర్పును మద్రాసు హై కోర్టులో క్రిమినల్ అప్పీల్ నెం.1/2010 కేసు వేసి , సవాలు చేయగా , తేదీ 9.03.2010 నాటి ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా కొట్టి వేయబడెను.

7.1 pw-1 ఇచ్చిన వాంగ్మూలములో కొన్ని అనుగుణముగా లేవన్న వాదనలతో హైకోర్టు ఏకీభవించుచూ సంఘటన జరిగిన సమయానికి బిడ్డ అప్పీలుదారు వద్దనే విడవబడెనా అన్న ఒకే విషయాన్ని పరిశీలించవలెనని అభిప్రాయపడెను మరియు రికార్డులోగా ఎవిడెన్స్ ను సవిస్తరముగా పరీక్షించి, అప్పీలుదారు చనిపోయిన బిడ్డతో వుండుట చివరిసారిగా చూచిరనే ట్రయల్ కోర్టు వారి తీర్మానమును స్థిరపరచిరి కాబట్టి ., చావు ఏ విధముగా చావు సంభవించెనో వివరించే బాధ్యత అప్పీలుదారుపైనున్నదని ఉన్నత న్యాయస్థానము పరిశీలించెను -పిడబ్ల్యు .4 మరియు పిడబ్ల్యు -5 స్వతంత్ర సాక్షులనియూ, వారిరువురూ తేదీ 21.06. నాడు ఘటనా స్థలములో అప్పీలుదారుని 2007 చూచినట్లు సాక్ష్యమిచ్చిరనియూ, ఆమె చనిపోయిన బిడ్డతో వుండగా చూచిన రోజే , ఆమెను అరెస్ట్ చేసిరనియూ మరియు సంఘటన జరిగినపుడు ఆమె ఒక్కతే బిడ్డతోనున్నదనియూ కాబట్టి ఎలిబి గూర్చిన మనవి చెల్లదనీ ఉన్నత న్యాయస్థానము తీర్మానించెను .

ఉన్నత న్యాయస్థానము ఇతర విషయాలతో పాటు ఈ క్రింది విధముగాతీర్మానించెను-:

